ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది 25-07-2025 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ఈ-గవర్నెన్స్ డిజిటల్ పబ్లిక్ సర్వీస్ డెలివరీని బలోపేతం చేయడానికి తెలంగాణ ప్రభుత్వం ఎస్టోనియా దేశంతో కలిసి పనిచేస్తుందని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.
2. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం రేషన్ కార్డులను అందజేస్తున్నదని, అది నిరంతర ప్రక్రియ అని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.
3. రాష్ట్రంలో కొత్తగా నిర్మించిన 1,000 అంగన్‌వాడీ భవనాలను నవంబర్ 19న ప్రారంభించనున్నట్లు రాష్ట్ర పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క ప్రకటించారు.
4. 25 OTT వెబ్‌సైట్‌లను బ్లాక్ చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది.

-------------------------

**SRIDHAR BABAU**

ఈ-గవర్నెన్స్ డిజిటల్ పబ్లిక్ సర్వీస్ డెలివరీని బలోపేతం చేయడానికి తెలంగాణ ప్రభుత్వం ఎస్టోనియా దేశంతో కలిసి పనిచేస్తుందని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. మన దేశంలోని ఎస్టోనియన్ రాయబారి మార్జే లూప్ ఉన్నత స్థాయి వాణిజ్య ప్రతినిధి బృందంతో ఈ రోజు సచివాలయంలో జరిగిన సమావేశం తరువాత శ్రీధర్ బాబు ఎస్టోనియాలో ఆరోగ్య రికార్డులను 100 శాతం డిజిటలైజేషన్ చేసినందుకు, ఆ దేశంలో అధునాతన డిజిటల్ మౌలిక సదుపాయాలను సాధించినందుకు మంత్రి ప్రశంసించారని అధికారిక ప్రకటనలో తెలిపారు. ఎస్టోనియా అనుభవం, సాంకేతిక నైపుణ్యాన్ని తెలంగాణ ఉపయోగించుకోవాలని భావిస్తున్నట్లు శ్రీధర్ బాబు అన్నారు.

**PN**

-------------------------

**జగిత్యాల జిల్లా**

అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డులను ప్రభుత్వం అందజేస్తున్నదని, అది నిరంతర ప్రక్రియ అని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. జగిత్యాల జిల్లా అర్బన్, రూరల్ మండలాలకు చెందిన 10 వేల 017 కొత్త తెల్ల రేషన్ కార్డులను, ధర్మపురి నియోజకవర్గానికి సంబంధించి మంజూరైన 5,630 రేషన్ కార్డులను , జగిత్యాల ఎం ఎల్ ఏ డా. సంజయ్ కుమార్ - జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో కలిసి మంత్రి లబ్ధిదారులకు అందజేసారు.

**PTC - JGL**

--------------------

**SEETHAKKA**

మాజీ ప్రధానమంత్రి దివంగత ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా నవంబర్ 19న రాష్ట్రంలో కొత్తగా నిర్మించిన 1,000 అంగన్‌వాడీ భవనాలను ప్రారంభించనున్నట్లు రాష్ట్ర పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క ప్రకటించారు. ఈరోజు సచివాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ... ఈ గడువుకు అనుగుణంగా నిర్మాణ పనులను వేగవంతం చేసి భవనాలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ సేవలను మెరుగుపరచడం, పోషకాహార లోపాన్ని నివారించడమే లక్ష్యంగా ఉన్న 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఈ సమావేశం జరిగింది.

**PN**

----------------------

**Child Development**

తెలంగాణ మహిళా శిశు సంక్షేమ శాఖలో నూతనంగా ఎంపికైన 23 మంది శిశు అభివృద్ధి ప్రాజెక్టు అధికారులు సీడీపీవోలకు నియామక పత్రాలను మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అందచేశారు. హైదరాబాద్ లోని డాక్టర్ బీఆర్. అంబేద్కర్ సచివాలయంలో మంత్రి ఈ రోజు ఒక కార్యక్రమంలో నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ... మహిళా శిశు సంక్షేమ శాఖకు సీడీపీఓలు వెన్నెముకగా పని చేస్తారని పేర్కొన్నారు.

**PN**

--------------------

**వరంగల్ జిల్లా**

వరంగల్ జిల్లాలోని మామునూరు విమానాశ్రయానికి భూసేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం 205 కోట్ల రూపాయల నిధులు విడుదలచేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాలోని మామునూరు వద్ద కొత్త బ్రౌన్ ఫీల్డ్ ఎయిర్పోర్ట్ నిర్మాణానికి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కే రామ్మోహన్ నాయుడు మార్చి నెలలో ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. దీంతో భూసేకరణ పనులను రాష్ట్ర ప్రభుత్వం శరవేగంగా పూర్తి చేస్తుంది.

**పీటీసీ- వరంగల్**

--------------------

## CABINET

ఈరోజు జరగాల్సిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశం వాయిదా పడింది. ఈ సమావేశం సోమవారం జరుగుతుంది. సవరించిన ఈ తేదీని సంబంధిత అన్ని ప్రభుత్వ విభాగాలకు తెలియజేసారు. సోమవారం జరిగే సమావేశంలో కీలకమైన పరిపాలనా, విధానపరమైన అంశాలను మంత్రివర్గం పరిశీలిస్తుందని భావిస్తున్నారు. ముఖ్యమంత్రి, కొంతమంది క్యాబినెట్ మంత్రులు న్యూఢిల్లీ పర్యటనలో ఉన్నారు. వారు ఈ సాయంత్రం తిరిగిరానున్నారు.

**PN**

-------------------------

## LS – MEETING

వర్షాకాల సమావేశాల్లో లోక్‌సభ కార్యకలాపాలు సజావుగా జరిగేలా చూడడానికి సభలోని అన్ని పార్టీల నాయకులతో స్పీకర్ ఓం బిర్లా ఈ రోజు సమావేశం నిర్వహించారు. సోమవారం నుండి సభ సజావుగా జరిగేలా ఈ సమావేశంలో ఏకాభిప్రాయం కుదిరింది. ప్రశ్నోత్తరాల సమయంలో చర్చలు జరిగేందుకు సభ సజావుగా సాగాలని బిర్లా కోరారు. ఈ సమావేశంలో బిజెపి, కాంగ్రెస్, ఎస్పీ, జెడి (యు) టిఎంసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**NSD**

-------------------

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా  కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలో నూతనంగా మంజూరైన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో శాసనసభ్యుడు కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ..ప్రస్తుత ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని సమర్ధంగా రేషన్ కార్డుల పంపిణీ చేపట్టింది అని తెలిపారు.

అనంతరం కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ.. కొత్తగూడెం నియోజకవర్గంలో తక్కువ సమయంలోనే దరఖాస్తుల పరిశీలన పూర్తి చేసి, మంజూరు ప్రక్రియ చేపట్టామని తెలిపారు.

**SOUND BYTE**

**PTC – B.KGM**

-----------------------

## OTT BAN

25 OTT వెబ్‌సైట్‌లను బ్లాక్ చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. అశ్లీల, అసభ్యకరమైన, అశ్లీల కంటెంట్‌ను ప్రదర్శించే యాప్‌లను నిషేధించింది. ఈ యాప్ లలో లైంగికరమైన,

అసభ్యకరమైన దృశ్యాలు ఉన్నాయని సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ గుర్తించి నిషేధ ఉత్తర్వులు జారీ చేసింది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ, మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ, కేంద్ర సమాచార సాంకేతిక పరిజ్ఞాన మంత్రిత్వ శాఖ, న్యాయ వ్యవహారాల విభాగం, పరిశ్రమ సంస్థలు FICCI, CII, మహిళలు, పిల్లల హక్కుల రంగంలోని నిపుణులతో సంప్రదించి మంత్రిత్వ శాఖ ఈ చర్య తీసుకుంది.

**NSD**

---------------------

పీఎం శ్రీ పథకం

విద్యార్థులకు శాస్త్ర సాంకేతిక రంగాల్లో మెలకువలు నేర్పించేందుకు కేంద్ర ప్రభుత్వం పీఎం శ్రీ స్కూల్ ఉపాధ్యాయులకు పలు అంశాల్లో ములుగు జిల్లా కేంద్రంలోని బండారుపల్లిలో శిక్షణ ఇస్తున్నారు. ఈ శిక్షణ ద్వారా ఉపాధ్యాయులు శాస్త్ర సాంకేతిక రంగాలు,డిజిటల్ వ్యవస్థలో మెలకువలు నేర్చుకొని తమ పాఠశాలలో విద్యార్థులకు బోధించడం జరుగుతుందని జిల్లా అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ కాటం మల్లారెడ్డి ఆకాశవాణికి తెలిపారు.

**----------- బైట్ కాటం మల్లారెడ్డి -----------**

**పీటీసీ - ములుగు**

-------------------

**జోగులాంబ గద్వాల జిల్లా**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల గురించి గ్రామాల్లో అవగాహన కల్పించాలని స్వేచ్ఛ సర్వేక్షన్ సమన్వయ అధికార కేంద్ర బృందం సభ్యుడు సతీష్ అన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా స్వచ్ఛ భారత్ మిషన్ జిల్లా సమన్వయకర్త తో కలిసి ఆయన మనోపాడు మండలం బోరవెల్లి గ్రామంలో పర్యటించారు.

**పీటీసీ - జోగులాంబ గద్వాల**

---------------------

**WEATHER**

రాష్ట్రంలో ఆదిలాబాద్,. కొమురం బీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జ.యశంకర్ భూపాలపల్లి, ములుగు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో  అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలియజేసింది. అన్ని జిల్లాల్లో కూడా వచ్చే 48 గంటల్లో ఉరములు, మెరుపులతో కూడిన వర్షం కురుయవచ్చని కూడా సూచించింది.

**PN**

----------------------

**CRICKET**

మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రా ఫోర్డులో భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య జరుగుతున్న ఆండర్సన్-టెండూల్కర్ ట్రోఫీ 4వ టెస్ట్ లో ఈ రోజు 3వ రోజు  ఇంగ్లాండ్  తొలి ఇన్నింగ్స్ లో రెండు వికెట్లకు 225 పరుగుల వద్ద ఇన్నింగ్స్‌ను తిరిగి ప్రారంభించింది. తొలి ఇన్నింగ్స్ లో భారత్ 358 పరుగులకు ఆలౌట్ అయింది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత జట్టు 1-2తో వెనుకబడి ఉంది.

**NSD**

---------------------

**CHESS KONERU HUMPY**

భారత దిగ్గజ గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి జార్జియాలోని బటుమిలో నిన్న రాత్రి జరిగిన FIDE మహిళల చదరంగం ప్రపంచ కప్ పోటీలో చైనా టాప్ సీడ్ లీ టింగ్జీని ఓడించారు. రాపిడ్, బ్లిట్జ్ ఫార్మాట్‌లలో జరిగిన సెమీఫైనల్ టైబ్రేక్‌లో హంపి 5-3 తేడాతో టింగ్జీపై విజయం సాధించారు. ఇకా 19 ఏళ్ల దివ్య దేశ్‌ముఖ్‌తో అఖిల భారత టైటిల్ పోరుకు సిద్ధమయ్యారు. గ్రాండ్‌మాస్టర్ టైటిల్‌ను గెలుచుకున్న భారత తొలి మహిళ హంపి వరుసగా రెండో క్యాండిడేట్స్

టోర్నమెంట్‌కు అర్హత సాధించారు. FIDE మహిళల చెస్ ప్రపంచ కప్ ఫైనల్‌కు చేరుకున్నందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపీని అభినందించారు.

**NSD**

------------------------------

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 25TH JULY, 2025**
**SDP:HR (Released at 16:30) PAGE NO: 01**

**CHESS KONERU HUMPY:** India’s No. 1 women’s chess player, Koneru Humpy, defeated China’s top seed Lei Tingjie in the FIDE Women’s World Cup in Batumi, Georgia last night. In an exciting semifinal tiebreak played in both the rapid and blitz formats, Humpy prevailed over Tingjie 5-3 to set up an all-India title clash with her admirer, 19- year-old Divya Deshmukh. Humpy, India’s first woman to earn the Grandmaster title, qualified for her second successive Candidates tournament. Andhra Pradesh Chief Minister Chandrababu Naidu congratulated grandmaster Koneru Humpy for reaching the FIDE women's chess world cup final. NSD/X 8

**SEETHAKKA:** State Panchayat Raj Minister Seethakka announced that 1,000 newly constructed Anganwadi buildings will be inaugurated on November 19, coinciding with the birth anniversary of former Prime Minister Indira Gandhi, who pioneered Anganwadi services in India. Chairing a review meeting at the Secretariat today, Minister Seethakka directed officials to expedite construction work to meet the deadline. The meeting was held as part of a 100-day action plan aimed at improving Anganwadi services and combating malnutrition across the

State. The Minister said Anganwadi centers in Telangana should serve as role models for the country and also stressed the importance of maintaining cleanliness and safety in these centers. Seethakka said regular inspections by district officials are essential. PN 10

**KISHAN:** Union Coal and Mines Minister Kishan Reddy accused Congress party of misleading Backward Classes (BCs) with false promises and unconstitutional reservations. Talking to media at New Delhi today, Kishan Reddy alleged that the Congress party is deceiving BC communities by announcing a 42 per cent reservation for them, which, he claimed, includes a 10 per cent quota for Muslims. Referring to previous 4 per cent Muslim reservation introduced under BC-E category during former Chief Minister late Y S Rajasekhar Reddy's tenure, Kishan Reddy pointed out that High Court had twice declared such reservations unconstitutional. The Minister said if the Congress is truly committed to BC empowerment, Revanth Reddy should resign and appoint a BC Chief Minister," he demanded. PN 10



**CABINET:** The State cabinet meeting originally scheduled for today has been postponed. The meeting will now be held on Monday, according to an official statement. While the reason for the rescheduling has not been formally disclosed, the revised date has been communicated to all concerned departments. The cabinet is expected to take up key administrative and policy matters during the upcoming session. It may be recalled that Chief Minister and a few cabinet ministers were in New Delhi and returned this evening. PN 6

**SC:** The Supreme Court, in a judgment, held that there was no discrimination against Andhra Pradesh or Telangana by Centre by conducting delimitation exercise in Union Territory of Jammu & Kashmir without holding the same in the

Telugu States. A Bench headed by Justice Surya Kant referred to Article 170(3) of the Constitution which mandates "readjustment of seats in the Legislative Assembly of a State and the division of the State into territorial constituencies after each census". The Section 26 of the Andhra Pradesh Reorganisation Act of 2014 was subject to Article 170(3) of the Constitution, the Bench held. Justice Kant said delimitation in the States of Andhra Pradesh and Telangana have to be conducted only after the census schedules in 2026. The top court dismissed plea filed by Prof. K. Purushottam Reddy seeking directions to Centre to operationalise Section 26 of Reorganisation Act dealing with delimitation of Assembly constituencies. DESK12

**LS - RS – ADJOURN:** Both the Houses have been adjourned for the day following the ruckus created by the Opposition over various issues. When the Lok Sabha met at 2:00 PM after first adjournment, the opposition members continued with their protest disrupting the proceedings of the House. BJP MP Jagdambika Pal, who was on the chair, appealed to the opposition members to go back to their seats and allow the House to function. Despite the repeated appeal of the Chair, the opposition continued with their sloganeering, forcing the chair to adjourn the House for the day. Similar scene was witnessed in Rajya Sabha. The Rajya Sabha was first adjourned at 12 noon and then finally for the day following the opposition ruckus over various issues. When the Rajya Sabha met after first adjournment at 12 noon, Ghanshyam Tiwari, who was on the chair, tried to run Question Hour but the opposition members continued their protest raising their demand. NSD 12



**OTT BAN:** Union Government has directed blocking of 25 OTT websites and apps showcasing obscene, vulgar and in some cases, pornographic content. The Ministry of Information and Broadcasting noted that some content on these platforms include sexual innuendos and in some cases long portions of sexually

explicit scenes. It also added that such content depicted obscenity and vulgarity in several inappropriate contexts. The action was taken by Ministry in consultation with Union Ministry of Home Affairs, Women and Child Development, Union Ministry of Information Technology, Department of Legal Affairs, industry bodies FICCI and CII and experts in field of women and child rights. NSD 9

**OMC:** The Telangana High Court has dismissed a revision petition filed by IAS officer Y. Srilakshmi, seeking acquittal in Obulapuram Mining Company (OMC) illegal mining case. The court upheld her status as an accused, paving the way for the CBI to investigate her role further. In October 2022, a CBI court rejected Srilakshmi's discharge petition. Challenging this, she approached the High Court, which initially ruled in her favor. However, the CBI appealed to the Supreme Court found fault with the High Court's decision for not considering the CBI's arguments. The Supreme Court directed the High Court to rehear the case within three months, ensuring both parties' arguments were considered. After reviewing the arguments, the Telangana High Court dismissed Srilakshmi's revision petition, reinforcing her involvement in the case. DESK 11

**LS - MEETING:** Lok Sabha Speaker Om Birla today held a meeting of the leaders of all parties in the Lok Sabha to ensure smooth functioning of the House during the ongoing Monsoon Session. During the meeting, a consensus was built up for the smooth functioning of the House from Monday. Birla emphasised on smooth functioning of the House so that the discussions during Question Hour can be taken up. During the meeting, leaders from BJP, Congress, SP, JD (U) and TMC among others were present. NSD 7

**CRICKET:** In Cricket, England were ......... for ........... in their first innings against India on Day 3 of 4th Test of Anderson-Tendulkar Trophy at Old Trafford in Manchester, when reports last came in. Hosts England resumed their innings today at the overnight score of 225 for two. India were all out for 358 in their first

innings yesterday. Currently, Indian team is trailing 1-2 in the five-match Test series. NSD 5



**SRIDHAR BABU:** State IT and Industries Minister Sridhar Babu said today that Telangana government will collaborate with Estonia country to strengthen e-governance and digital public service delivery. After a meeting with Estonian Ambassador to India Marje Luup and a high-level trade delegation at the Secretariat here, the minister commended Estonia for achieving 100 per cent digitisation of health records and for its advanced digital infrastructure, an official release said. Sridhar Babu said Telangana seeks to draw upon Estonia's experience and technical expertise. PN

**WEATHER:** Heavy rain Very likely to occur at isolated places in Adilabad, KomaramBheem Asifabad, Mancherial, Nirmal, Nizamabad, Jayashankar Bhupalapally, Mulugu, Bhadradri Kothagudem districts of Telangana. Thunderstorm accompanied with Lightning and Gusty winds Very likely to occur at isolated places in ALL districts of Telangana in next 48 hours. PN

**HEADLINES**

1. Telangana government to collaborate with Estonia country to strengthen e-governance and digital public service delivery.
2. One thousand newly constructed Anganwadi buildings to be inaugurated on November 19, coinciding birth anniversary of former Prime Minister Indira Gandhi.
3. Union Coal and Mines Minister Kishan Reddy accuses Congress party of misleading Backward Classes (BCs) with false promises and unconstitutional reservations.

4. Telangana High Court dismisses a revision petition filed by IAS officer Y. Srilakshmi, seeking acquittal in Obulapuram Mining Company (OMC) illegal mining case.

**ORDER**

SRIDHAR BABU – SEETHAKKA – KISHAN – LS RS ADJOURN – LS MEETING

**BREAK**

CABINET – OTT BAN – OMC – WEATHER – CHESS KONERU HAMPY – CRICKET - SC – OTHER ITEMS IF ANY….